
విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 190 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 4 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 190 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 4 SUNDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

# వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం..: చంద్రబాబు



అమరావతి: అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినతులు అన్నింటిని పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైకాపా కారణంగా ప్రతి మండలంలోనూ ఓ భూకుంభకోణం వెలుగు చూస్తోందని తెలిపారు. రికార్డులను కూడా తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. "రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తాం. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కరిస్తాం. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. నియోజకవర్గాలు, జిల్లాల్లో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. నా పర్యటనల వల్ల ఎవరూ ఇబ్బందిపడకుండా మార్పులు తెస్తాం. శాఖల వారీగా సమీక్షలు సత్ఫలితాలు ఇస్తున్నాయి" అని చంద్రబాబు తెలిపారు.

**ఒక్కో కుటుంబానికి రూ. 3వేలు.. నిధులు విడుదల చేసిన చంద్రబాబు**

ఏపీలో దాదాపుగా మూడు వారాల నుంచి జోరుగా వానలు కురుస్తున్నాయి. ప్రస్తుతం కొంత శాంతించినప్పటికీ తీర ప్రాంతాల్లో మాత్రం వర్షాలు పడుతూనే ఉన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నిండు కుండలా మారడంతో నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరుతుండటంతో గోదావరి వద్ద ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరదలవల్ల, వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీనికి సంబంధించిన నిధులను విడుదల చేశారు.

**రూ. 3వేలకు సాయం పెంపు :** భారీ వర్షాల వల్ల పునరావాస కేంద్రాలకు చేరిన బాధితులకు కుటుంబానికి రూ. 3వేల చొప్పున ఇవ్వనున్నారు. గత ప్రభుత్వం రూ. 2వేల సాయం చేయగా, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని రూ. 3వేలకు పెంచింది. పరిహారం సొమ్ముతోపాటు 25 కేజీల బియ్యం, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, పామోలిన్ నూనె, కందిపప్పు కూడా అందివ్వాలని ఆదేశించారు. నిత్యావసరాల కోసం, ప్రత్యేక ఆర్థిక సాయం కోసం అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. 15.29 కోట్లు విడుదల చేశారు. వరద ప్రభావానికి గురైన ఎనిమిది జిల్లాల్లో తాగునీటి సరఫరా, పాలు, ఆహారం, పారిశుధ్యం, వైద్యసేవల కోసం రూ. 26.50 కోట్లు మంజూరయ్యాయి.

**వరద ప్రవాహంవల్లే అధిక నష్టం :** గతేడాది డిసెంబరులో తుపాను నష్టానికి రూ. 847.22 కోట్లు, ఖరీఫ్ లో వాటిల్లిన పంట నష్టానికి సంబంధించి రూ. 442 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికే వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు పర్యటించి బాధితులకు భరోసా కల్పించారు. నష్టపోయిన పంటలకు సంబంధించి వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని ఆయా జిల్లాలకు చెందిన ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహంవల్లే అధిక నష్టం వాటిల్లుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల మొదటివారంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్న విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో సాయపడేందుకు విపత్తుల నిర్వహణ సంస్థ నాలుగు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచింది. కొన్ని జిల్లాల్లో రాబోయే రెండురోజులు తేలికపాటి జల్లులు కురుస్తాయని తెలిపింది.

# ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి: మోదీ



దిల్లీ: ఆహార నిల్వలు భారత్‌లో సమృద్ధిగా ఉన్నాయని, ప్రపంచ ఆహార భద్రతకు దేశం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దిల్లీలో నిర్వహిస్తున్న 32వ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చర్ ఎకనామిక్స్ (ఐసీఏఈ) సదస్సుని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించామన్నారు. ప్రస్తుతం పాలు, పప్పుదినుసులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పత్తి, చక్కెర, తేయాకు పంటల్లో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా అవతరించిందన్నారు. రసాయన రహిత, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపి వినియోగించాలనే లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. భారత్ గత 10 ఏళ్లలో వాతావరణ పరిస్థితులు తట్టుకునే 1,900 కొత్త వంగడాలను మన వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సదస్సు ఈ నెల 7 వరకు జరగనుంది. 'సుస్థిర వ్యవసాయం- ఆహార వ్యవస్థల దిశగా పరిమాణం' అనే థీమ్‌తో ఈ ఏడాది సదస్సు నిర్వహిస్తున్నారు. భారత్‌లో ఈ సదస్సు 65 ఏళ్ల తర్వాత నిర్వహించడం గమనార్హం. వ్యవసాయ రంగానికి సంబంధించి శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన వాటిని ప్రదర్శించనున్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని బలపరచడమే దీని ముఖ్య ఉద్దేశం.

# గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టం రద్దు.. త్వరలో కొత్త చట్టం..

విజయవాడ: సహకార వ్యవస్థను గాడిలో పెట్టి సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాలా సేవలందిస్తామని.. అందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు శ్రీ అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వానికైనా, ప్రజలకైనా వ్యవసాయం మరియు సహకార సంఘాలు అత్యంత ప్రాధాన్యమైనవి అన్నారు. ఈ రంగాలు లేని సమాజాన్ని కూడా ఊహించలేమన్నారు. 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. భూ యజమాని అంగీకారం ఉంటేనే కార్డు ఇవ్వాలని మెలిక పెట్టడంతో, గతంలో వచ్చిన ప్రయోజనాలు కూడా అందక రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించాలని, చిట్టచివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలని, నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.



**90 శాతానికి పైగా కౌలు రైతులే వ్యవసాయం..**

సొంత రైతులే వ్యవసాయాన్ని వదిలేస్తున్న నేపథ్యంలో, సాగు బాధ్యతను కౌలు రైతులే తీసుకుంటున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో 90 శాతానికిపైగా కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారన్నారు. సీసీఆర్‌సీ పేరిట అనాలోచిత చట్టాన్ని తెచ్చి అన్నదాతలను గత ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. సీసీఆర్‌సీ కార్డులు రాక, ప్రభుత్వ ప్రయోజనాలు అందక, రైతులు కష్టాల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కూటమి ప్రభుత్వం రాకతో రైతాంగానికి మళ్లీ మంచిరోజులు రావాలని, వ్యవసాయానికి ఊతమిచ్చేలా సహకార వ్యవస్థ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కౌలు రైతులకు రుణాలు సులభంగా అందే పరిస్థితి రావాలని, ఇప్పటికే రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు **(మిగతా 3వ పేజీలో)**

# ప్రపంచస్థాయి రైల్వే స్టేషన్‌గా రాజమహేంద్రవరం: ఎంపీ పురందేశ్వరి




రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌ను రూ. 250 కోట్లతో ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేస్తామని భాజపా ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పలువురు భాజపా నేతలతో కలిసి ఆమె రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. పుష్కరాలు జరిగే 2027లోగా పనులు పూర్తి చేస్తామన్నారు. స్టేషన్ సమస్యలపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని పురందేశ్వరి తెలిపారు. కొవ్వూరు, అనపర్తిలో మరికొన్ని రైళ్లు ఆపాలని కోరినట్లు చెప్పారు. రాజమహేంద్రవరం స్టేషన్ తూర్పువైపున కూడా అభివృద్ధి చేస్తామని డీఆర్ఎం పాటిల్ తెలిపారు. రోడ్ కమ్ రైలు వంతెనపై భారీ వాహనాలు నిషేధించాలని కోరామన్నారు.

# విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక.. బరిలో కూటమి అభ్యర్థి?



విశాఖపట్నం: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఉప ఎన్నిక బరిలో అభ్యర్థిని నిలబెట్టే యోచనలో కూటమి ఉంది. వైకాపా అభ్యర్థిగా ఇప్పటికే విజయనగరం జిల్లాకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేరును ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఖరారు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక స్థానిక ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు వైకాపాను వీడి కూటమిలో చేరారు. మొత్తం 822 మంది ఓటర్లు ఉన్నారు. ఉప ఎన్నికకు ఈనెల 6న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 6 నుంచి 13 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఆగస్టు 30న ఉపఎన్నిక జరగనుంది. విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ.. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో పార్టీ మారాడనే అభియోగంతో అప్పట్లో అతనిపై వైకాపా అనర్హత వేటు వేయించింది. వంశీకృష్ణపై అనర్హత వేటుతో వచ్చిన ఉపఎన్నికలో కూటమి అభ్యర్థిని పోటీకి నిలబెట్టే యోచనపై విశాఖలో ఎమ్మెల్యేలు, ఎంపీ సీఎం రమేశ్ కీలక సమావేశం నిర్వహించారు. దీంతో విశాఖ జిల్లాలో రాజకీయ సందడి మొదలైంది.

# తాడేపల్లి కాంప్లెక్స్‌లో రౌడీలందరితో సజ్జల సమావేశం: డొక్కా



అమరావతి: రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పేందుకు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. తాడేపల్లిలో రౌడీలందరితో సమావేశం నిర్వహించిన సజ్జల అందుకు సంబంధించి సూచనలు చేశారన్నారు. పోలీసులు విచారణ జరిపించి సజ్జలపై చర్యలు తీసుకోవాలని డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. రాజధాని ప్రాంతంలోని ఐకానిక్ టవర్ల ప్రాంతంలో ఆయన పర్యటించారు. కల్కి సినిమాలోని కాంప్లెక్స్ లాంటి తాడేపల్లి ప్యాలెస్?లో డాన్?లందరిని తీసుకొచ్చి మీటింగ్ పెట్టారని అన్నారు. కాంప్లెక్స్?లో కమాండర్?లా సజ్జల రామకృష్ణారెడ్డి కుట్రలు, కుతంత్రాలకు ప్రణాళికలు రచించారని చెప్పారు. జగన్ కాంప్లెక్స్?లో సుప్రీం లాంటివారని ఆయన అభివర్ణించారు. సుప్రీం కన్నా కనపడని శక్తి ప్యాలెస్?లో ఉందని ఆశక్తి ఆదేశాలతోనే కుట్రలు, కుతంత్రాలు అమలవుతున్నాయని అన్నారు. చట్టాలని పాటించని వీరు కూటమి నేతలు చట్టాలు అనుసరించడం లేదు అని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. ఇకనైనా వైసీపీ నేతలు తమ తీరును మార్చుకోవాలని డొక్కా అన్నారు.

# నన్ను కార్యకర్తలు క్షమించాలి - బుద్దా వెంకన్న సంచలనం..



అమరావతి: టీడీపీ నేత బుద్దా వెంకన్న కీలక వ్యాఖ్యలు చేసారు. వైసీపీ దుర్మార్గపు పాలనలో అనేక పోరాటాలు చేశామన్నారు. వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్ని నాని, విజయ్ సాయి రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడినట్లు తెలిపారు. తన మీద మొత్తం 37 కేసులు పెట్టారు టీడీపీ పార్టీ కోసమే పెట్టించుకున్నానన్నారు. తనను నమ్ముకున్న వారికి ఏమీ చేయలేకపోతున్నా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బుద్దా వెంకన్న వ్యాఖ్యలు ఇప్పుడు విజయవాడలో కలకలంగా మారాయి.

**ఏమీ చేయలేకపోతున్నా :** విజయవాడ టీడీపీ నేత బుద్దా వెంకన్న చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. పదవి లేక పోవడంతో ప్రజలకు, తనను నమ్ముకున్న వారికి ఏమీ చేయలేకపోతున్నా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఐల ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ఎమ్మెల్యేల మాట నెగ్గిందన్నారు. ఎమ్మెల్యే ఎవరిని అడిగితే వారిని సీఐలుగా నియమించారన్నారు. తన మాట చెల్లటం లేదన్నారు. అవేదనగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తానే ఇతరుల మీద ఆధారపడ్డానని చెప్పుకొచ్చారు. నమ్ముకున్న వారికి తానేమి చేస్తానని ప్రశ్నించారు.

**టికెట్ ఇవ్వకపోయినా :** కార్యకర్తలు తనను క్షమించాలన్నారు. 2024 ఎన్నికల సందర్భంలో రక్తంతో చంద్రబాబు నాయుడు చిత్రపటం కాళ్ళు కడిగాను. నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా బాధపడలేదు. చంద్రబాబు నాయుడు ఇంటి మీదకు జోగి రమేష్ వెళితే నేను వెళ్లి అడ్డుకుని నిలబడ్డా. ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరు అప్పుడు వచ్చారో చెప్పాలి" అనిఅన్నారు. ఐదేళ్ల వైసీపీ దుర్మార్గపు పాలనలో అనేక పోరాటాలు చేశామన్నారు. వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్ని నాని, విజయ్ సాయి రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడినట్లు తెలిపారు. తన మీద మొత్తం 37 కేసులు పెట్టారు టీడీపీ పార్టీ కోసమే పెట్టించుకున్నానన్నారు.

**న్యాయం జరగలేదు :** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు న్యాయం జరగలేదని భావిస్తున్నానని... ఈ మాట ఆవేదనతోనే చెబుతున్న తప్ప వ్యతిరేకతతో కాదని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఎంతోమంది పోరాటం చేసి, ఎదురు తిరిగి టీడీపీలో టికెట్లు పొందారన్నారు. తనకు టికెట్ ఇవ్వకపోయినా ఏమాత్రం నిరుత్సాహపడకుండా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశానని చెప్పుకొచ్చారు. అయితే ఎమ్మెల్యే పదవి ఉంటేనే ఏమైనా మాట చెల్లుతుందని 2024 ఎన్నికల్లో తెలుసుకున్నానన్నారు. కార్యకర్తలకు టీటీడీ లెటర్లు కూడా ఇప్పించలేని దుస్థితిలో ఉన్నానన్నారు. 2029 ఎన్నికల్లో పోరాటం చేసైనా టీడీపీ ఎమ్మెల్యే టిక్కెట్టు సాధిస్తానని.. ఎమ్మెల్యేగా గెలుస్తానని స్పష్టం చేశారు.

# 2 కోట్ల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతి: పెమ్మసాని



గుంటూరు: దేశవ్యాప్తంగా 2 కోట్ల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతిచ్చిందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గత ప్రభుత్వ తీరు వల్లే ఇళ్ల నిర్మాణాల్లో రాష్ట్రం వెనకబడిందన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర నిధులను వినియోగించుకుంటే ఇప్పటికే 5, 6 లక్షల ఇళ్లు కట్టించి ఉండొచ్చన్నారు. ఉపాధి హామీకి సంబంధించి కేంద్రం పరిమితి లేకుండా నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. నరేగా నిధుల వినియోగంలోనూ గత ప్రభుత్వం విఫలమైందన్నారు. పూర్తి స్థాయిలో నిధులు వినియోగించుకొని జల్‌జీవన్ మిషన్ పూర్తి చేసుకోవాల్సిన అవసరముందని పెమ్మసాని అన్నారు.

# అంగన్వాడీల మీద వేధింపులు నివారించాలి



రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 3: అన్నమయ్య జిల్లా రాయచోటి లోని దుద్యాల గ్రామం పెద్ద జంగం పల్లి అంగన్వాడీ వర్కర్ జె. నాగరత్నమ్మ మీద రాజకీయ నాయకుల వేధింపులు బెదిరింపులు తీవ్రతరం కావడం తో దిక్కుతోచక తీవ్ర మనస్తాపం తో పురుగుల మందు తాగడం వలన అపస్మారకస్థితి లోకి వెళ్లడం బాధాకరం అని తెలిపారు. 2011 లో అంగన్వాడీ పోస్ట్ కు పోటీ పడిన ప్రముఖ పత్రిక విలేకరి బంధువుకు ఉద్యోగం రాలేదని. నాగరత్న వైసిపి నేపథ్యం ఉన్నందువలన వారి వలనే ఉద్యోగం రాలేదని భావించి అది మనసు లో ఉంచుకుని నేడు టిడిపి అధికారం చేపట్టిన తరువాత ఆ విలేకరి మరియు కొంతమంది కొంతకాలంగా నాగరత్న ను ఉద్యోగం లో నుండి తొలగించాలని సూపర్వైజర్ మీద ఒత్తిడి తేవడం ఇతర అంగన్ వాడిలను నాగరత్న కు మద్దతిఇవ్వొద్దు అని చెప్పిన దాకలాలు కూడా ఉన్నాయన్నారు. మరోవైపు నాగరత్న తో. పాటు చిన్నమండెం లో జానకి అనే వర్కర్ కుటుంబసభ్యులు గత ఎన్నికలలో వైసిపి ఏజెంట్ గా కూర్చున్నారనే నెపం తో ఆమెకు ఒకేసారి మూడు మెమో లు ఇచ్చి ఉద్యోగం నుండి తొలగించాలనే అభిప్రాయానికి వచ్చారు%శీ%టే వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోచ్చున్నారు. విచారణ పేరుతో రజని అనే వర్కర్ సర్టిపికెట్స్ తీసుకొని అవి ఇవ్వకుండా అవి నకిలీవి అని చెప్పి ఇలా రక రకాలుగా అంగన్వాడీ లను వేధించడం సరైనది కాదన్నారు. ఈ విషయాలు మంత్రికి కలెక్టర్ కి యస్పి దృష్టి కి తీసుకెళ్తామని అంగన్వాడీ ల కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు అంగన్వాడీ లు పాల్గొన్నారు


# ప్రజాదర్బార్ లో బాధితులకు మంత్రి మండిపల్లి భరోసా



రాయల్ జర్నలిజంరాయచోటి ఆగస్టు 3: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం తమ క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కు తమ సమస్యలు విన్నవించేందుకు వందల మంది ప్రజలు తరలివచ్చారు. అన్నమయ్య జిల్లా నలు మూలల నుంచి ప్రజలు ఉదయం 9:00 గంటలకే ఇక్కడికి చేరుకుని వినతి పత్రాలతో బారులు తీరారు. ఉదయం 9:00 నుంచి సాయంత్రం వరకు ప్రజల కష్టాలు వింటూ మంత్రి మండిపల్లి వినతులు స్వీకరించారు. విజయవాడ నుంచి జిల్లాకు చేరుకున్న మంత్రివర్యులకు రోజురోజుకు అధిక సంఖ్యలో బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు సమర్పిస్తున్నారు.

# జర్నలిస్టుల ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 3: జర్నలిస్టుల ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఇటీవలే అన్నమయ్య జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన ప్రింట్ మీడియా అధ్యక్షులు గౌనుపల్లి శ్రీనివాసులు తో పాటు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమేష్ కుమార్ రాజు ,ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య మిగతా సభ్యులతో కలిసి వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బుకేను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి ఏపీడబ్ల్యూజే సంఘం నాయకులు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా చూస్తున్నమన్నారు. అర్హులైన జర్నలిస్టులకు మంచి జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని వారు తెలియజేశారు. వారితోపాటు ఏపీయూడబ్ల్యూజే గౌరవ సలహాదారుడు కొండూరు వెంకటరామరాజు, ఉపాధ్యక్షులు పల్లం చందు, సంగం సభ్యులు రాజమోహన్, నగలపాటి సూర్య ప్రకాష్ రాజు, తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో నలుగురి మరణంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



రాయల్ జర్నలిజం ( అమరావతి ) ఆగస్టు 03 : నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్థరాత్రి మట్టి మిద్దె కూలడంతో వంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు చనిపోయారు. వర్షాలకు నాని మిద్దె కూలిపోయింది. దీంతో నిద్రలోనే గురుశేఖర్ తో పాటు భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రొద్దుటూరులో 10వ తరగతి చదువుకుంటోంది. రాత్రికి రాత్రి కుటుంబంలో తల్లిదండ్రులతో సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథ అయ్యింది. ఈ ఘటనపై సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరుపున రూ. 10 లక్షల సాయం ప్రకటించారు. ప్రస్తుతం ప్రసన్న తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ(70) సంరక్షణలో ఉందని అధికారులు వివరించారు. ప్రసన్న పేరుతో రూ. 10 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు వృద్ధురాలైన నాగమ్మకు కూడా రూ. 2 లక్ష సాయం అందించాలని సీఎం అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు ఆ బాలికను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. చిన్న వయసులో తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ఆ బాలికకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా కూడా ప్రసన్నకు బాసటగా నిలుస్తామని సీఎం అన్నారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించిన కాయల రమణ యాదవ్

రాయల్ జర్నలిజం శింగనమల ఆగస్టు 03 :-అనంతపురం జిల్లా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జన్మదిన వేడుకలు అనంతపురంలోని వారి నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు అభిమానులు బండారు శ్రావణి శ్రీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కాయల రమణ యాదవ్, చెన్నయ్య, ప్రతాప్, గోపాల్ యాదవ్,



రామన్న యాదవ్, వేణు గోపాల్, భాష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శ్రమదానం



రాయల్ జర్నలిజం. చెన్నూరు .ఆగస్టు3: కాజీపేట మండలం చెన్నూరు పెన్నా నది ఒడ్డునఆంజనేయ కొట్టాలు శ్రీ పెన్నా ఆంజనేయ స్వామి ఆలయాల ప్రాంగణంలో బడి గుడి శుభ్రత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు, గురువులు వద్దిపర్తి పద్మాకర్ ఆధ్వర్యంలో, కడప టీం అధ్యక్షులు విశ్వనాథ్ పర్యవేక్షణలో, కడప అడ్మిన్ గిరిధర్ రెడ్డి, పాలగిరి లక్ష్మీదేవి తన టీము మెంబర్లు దాదాపు 50 మంది సభ్యులతో శనివారం ఉదయం ఆలయాల ప్రాంగణాల మొత్తం ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డి, కంపచెట్లను తొలగించి శ్రమదానం చేశారు, అదేవిధంగా గుడి ప్రాంగణం మొత్తం చీపురులతో శుభ్రం చేయడంతో పాటు ఆలయాల ప్రాంగణాల చుట్టూ ఎలాంటి చెత్త, చెదారం ప్లాస్టిక్ బాటిల్స్ పేపర్లు ఏరిపారేయడం తో పాటు గడ్డి ,మొక్కలు అన్ని ఒకచోట వేసి కాల్చి వేయడం జరిగింది, ఈ సందర్భంగా టీం లీడర్ పాలగిరి లక్ష్మీదేవి మాట్లాడుతూ, బడి శుభ్రత లో భాగంగా దేశవ్యాప్తంగా తమ సంస్థ సభ్యులు ఉన్నారని తెలిపారు, ఎక్కడైనా బడి, గుడికి సంబంధించిన పారిశుభ్రత సమస్యలు ఉంటే, అక్కడ ఆలయ కమిటీ సభ్యులు కానీ, స్థానిక ప్రజలు కానీ తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తమ టీము ఎలాంటి రుసుము తీసుకోకుండా స్వచ్ఛందంగా వచ్చి అక్కడి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు, పచ్చని గ్రామాలలో బడి ,గుడి ఎంతో ప్రాధాన్యత కలిగినవని మన దైనాందిత జీవితంలో అవి ఎంతో ఉపయోగపడేవని ఆమె తెలియజేశారు, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు కోరడంతో ఆలయాల ప్రాంగణం అంతా శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు, కాగా ఆలయాల సుభ్రత కొరకు వచ్చిన బడి,గుడి టీం సభ్యులందరికీ చెన్నూరు మాజీ సర్పంచ్ పొట్టి పాటి రానా ప్రతాపరెడ్డి దంపతులు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు.

# నీటి సమస్యకు అతిక ప్రాధాన్యత నేడు కొత్త బోర్.. మంత్రి మండిపల్లి

రాయల్ జర్నలిజంరాయచోటి ఆగస్టు 3:రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని ప్రజలు నీటి సమస్యతో నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీటి సమస్య పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు నీటి సమస్య ఉన్న గ్రామాలలో దాదాపు 15 బోర్లు వేయడం జరిగింది. ఇలా అవసరమైన ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరుగుతోంది. నేడు గాలివీడు మండలం, ఎగువగొట్టి వీడు గ్రామంలోని నాగన్న గుట్ట పాలెం లో బోరు వేయడం జరిగింది. ఈ బోరు నుంచి గ్రామానికి నీటి సరఫరా చేసి సమస్య పరిష్కరించడం జరుగుతుంది. దీంతో గ్రామ ప్రజలు నీటి సమస్య పరిష్కారం కాబోతున్నడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కమ్యూనిస్టు విలువలకు ఆదర్శం కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి




రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 3: నేడు కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తున్న నాయకులు కార్యకర్తలు కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అప్పుడే సమాజంలో కమ్యూనిస్టుల పట్ల గౌరవం అంకితభావం పెరుగుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు మండెం సుధీర్ కుమార్ పేర్కొన్నారు. కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి 39వ వర్ధంతి సందర్భంగా రాయచోటి పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి స్వాతంత్ర పోరాటంలో పాల్గొని జైలు జీవితాన్ని గడిపారని అన్నారు. అంతేకాకుండా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లో సభ్యునిగా చేరి నాయకునిగా ఎదిగి మూడు పర్యాయాలు లోకసభకు ఎంపికయ్యారని తెలిపారు. ఆయన నీతి, నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థం కొలబద్దగా పెట్టుకొని కమ్యూనిస్టులు పనిచేయడం ద్వారా సమాజంలో గౌరవాన్ని ప్రజల నుండి విశ్వాసాన్ని చూరగుంటామని తెలిపారు. ఎద్దుల ఈశ్వర్ రెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ నిరంతరం దళిత పేద బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారని కొనియాడారు. అందుకోసం ఆయన ఆస్తులను సైతం అమ్మి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, ఏఐటీయూసీ నాయకులు బూడిదపల్లె వెంకటేష్, నాయకులు పుల్లయ్య, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడే పుట్టిన శిశువులకు తల్లి పాలు శ్రేష్టకరం



రాయల్ జర్నలిజం. చెన్నూరు .ఆగస్టు. 3- తల్లిపాలు బిడ్డకు శ్రేష్టకరమని పుట్టిన పిల్లలకు ఒక గంటలోపు వచ్చే పసుపు పచ్చని పాలను బిడ్డకు ఇవ్వడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ గుర్రమ్మ తెలిపారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం చెన్నూరు- 1 తూర్పు హరిజనవాడ అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గురమ్మ మాట్లాడుతూ తల్లిపాల వారసువాలలో భాగంగా ఆగస్టు 1వ తేది నుండి 7వతేది వరకు మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ఆమె అంగన్వాడి కేంద్రంలో గల గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తెలపడం జరిగింది, అలాగే తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేష్టము అలాగే పుట్టిన పిల్లలకు 1గంట లోపు వచ్చే పసుపు పచ్చని పాలను బిడ్డ కు ఇవ్వడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని రెండు సంవత్సరాల వయసు వచ్చేంత వరకు కూడా తల్లిపాలన అందించవలసినదిగా ఆమె సూచించారు,అలాగే బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా అడుగులు వేయమన్నారు. పిల్లలు పుట్టిన వెంటనే వారికి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని తెలిపారుఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి చంద్రకళ, ఏఎన్ఎం జ్యోత్స్న, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్ లు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# దప్పేపల్లి గ్రామపంచాయతీలో కప్పదేవర



లక్కిరెడ్డిపల్లి:ఆగస్టు 3, రాయల్ జర్నలిజం: మండలంలోని దప్పేపల్లి గ్రామంలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో దప్పేపల్లి గ్రామ ప్రజలు కప్పదేవర నిర్వహించారు. దప్పేపల్లి గ్రామపంచాయతీలోని వేములవాండ్లపల్లి, గొల్లపల్లి ఊటుకుంటపల్లె, డి రామాపురం, మేడమాకుల గుంత, కొత్తపల్లె గ్రామాలలో కప్ప దేవర నిర్వహించడం జరిగింది. స్కూలు విద్యార్థులు కప్ప గంగమ్మకు నీరు పోసి ఉత్సాహంగా పాల్గొన్నారు

# తల్లిపాలు బిడ్డకు వరం



లక్కిరెడ్డిపల్లి: ఆగస్టు 3, రాయల్ జర్నలిజం : పుట్టిన గంటలోపే శిశువులకు ఇచ్చే ముర్రుపాలు తొలివ్యాధి నిరోధక ప్ టీకాగా ఉపకరిస్తుంది అని దేవలంపల్లి పీహెచ్సీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నజియా మెహతాజ్ అన్నారు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రెడ్డివారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎం శివశంకర్ మాట్లాడుతూ ముర్రుపాలులో విటమిన్ పీడీ ఈకే ప్రోటీన్లు మినరల్స్ క్రొవ్వు మొదలగు బిడ్డకు కావాల్సిన సమతుల్య ఆహార పుష్కలంగా ఉండటమే కాకుండా బలమైన వ్యాధి నిరోధక శక్తి ముర్రుపాల ద్వారానే లభిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎం శివకుమార్ ఏఎన్ఎం పుష్పలత ఆశ అంగన్వాడి సిబ్బంది గర్భవతులు మరియు ప్రజలు పాల్గొన్నారు

# చెన్నూరులో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 95వ జయంతి



రాయల్ జర్నలిజం. చెన్నూరు. ఆగస్టు. 3: మండల కేంద్రమైన చెన్నూరు పడమటి వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 95వ జయంతిని ఆదివారం అమావాస్య రోజున నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ. 6 గంటలకు గణపతి పూజ నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటలకు అమ్మవారికి 9 నదుల నుంచి సేకరించిన జలముతో పంచామృత అభిషేకం నిర్వహిస్తున్నారు. ఉదయం 11 .30 గంటలకు అమ్మవారికి ఊంజల సేవ నిర్వహిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవారు శాకాంబరి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనము ఇవ్వడం జరుగుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి సల్వ పందిర్లు ఏర్పాటు చేశారు.

# బాలింతలకు పోషకాహార గురించి అవగాహన సదస్సు

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 03 : తల్లిపాలతోనే బిడ్డ ఎంతో ఆరోగ్యంగా ఉంటారని బాపట్ల పట్టణ ఆరోగ్య పర్యవేక్షకులు జుగుంట రాంబాబు అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శనివారంహౌబాపట్ల పట్టణంలో ని 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తల కు, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకాహారహౌగురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య పర్యవేక్షకులు మాట్లాడుతూ తల్లిపాలు అనే వి బిడ్డకు దేవుడు ప్రసాదించిన వరం, గర్భిణీ స్త్రీ ప్రసవం అయిన అరగంట లోపే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు.మొదటిసారిగా తల్లి నుండి వచ్చే పాల ను ముర్రుపాలు వీటి నే కొలెస్ట్రామ్ అంటారు. ముర్రుపాలు లో మినరల్స్, వ్యాధి నిరోధక శక్తి కలిగిన యాంటీ బాడీస్, విటమిన్- ఏ , ప్రోటీన్లు, లాక్టోజ్ చెక్కెరలు, నీరు, సమృద్ధిగా లభ్యమగును. ముర్రు పాలు త్రాగించడం వలన బిడ్డకు నీళ్ల విరేచనాలు, డయేరియా, న్యూమోనియా, శ్వాసకోశ వ్యాధులు రాకుండా సమర్థవంతంగా నిరోధించు, అందువలన ముర్రుపాలు ను బిడ్డకు తల్లి ముందు గా ఇచ్చే మొదటి వ్యాధి నిరోధక టీకా గా అభివర్ణిస్తారు.మురిపాలు ప్రసవమైన ప్రతి తల్లికి మొదటి మూడు రోజులు వరకు లభ్యమగును. ఇవి పసుపు వర్ణంలో ,చిక్కగా, అతి తక్కువ మోతాదులో మాత్రమే తల్లి నుండి బిడ్డకు లభించును. కావున ప్రతి తల్లి తప్పనిసరిగా తన బిడ్డకు మురిపాలను త్రాగించాలి,హౌ తల్లిపాలు చాలా సురక్షితమైనవి,



ఏ విధమైన అంటూ సోకకుండా ఉంటాయి , బిడ్డకు కావలసినప్పుడల్లా తల్లి బిడ్డకు ఇవ్వవచ్చును, ఎప్పుడైనా ఇవ్వచ్చు ను, ఎక్కడైనా ఇవ్వవచ్చును, బిడ్డ ఏడ్చిన ప్రతిసారి తల్లి పాలు ఇవ్వవలెను దీని నే డిమాండ్ ఫీడింగ్ అంటారు, ప్రతి తల్లి తన బిడ్డకు నాలుగు నెలల వరకు ఏ ఇతర ద్రవ ఘన ఆహార పదార్థాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి "ఎక్స్ క్లూజువ్ - బ్రెస్ట్ ఫీడింగ్ "అంటారు. తల్లి బ్రెస్ట్ ఫీడింగ్ ప్రాక్టీస్ చేయడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రాకుండా నిరోధించవచ్చు ను, ఎక్కువ కాలం బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వలన రుతుస్రావము అనగా అండం విడుదలను ఆప వచ్చును దీనివల్ల మరల తల్లి వెంటనే గర్భం ధరించకుండా తాత్కాలికంగా కొన్ని నెలలపాటు వాయిదా వేయడానికి మంచి అవకాశం కలుగును. ఇది తాత్కాలిక గర్భనిరోధక పద్ధతిలో ఒక భాగంగా పనిచేయును.హౌస్త్రీల లో మాతృత్వం నకు సంబంధించిన పూర్తిస్థాయి హార్మోనులు విడుదల అయ్యే వారిలో స్త్రీ తత్వం మూర్తి భావించును. తల్లికి బిడ్డకు మధ్య అనుబంధం పెరుగు ను పిల్లల్లో మానసిక పెరుగుదల వికాసము పెంపొందించవచ్చు . బిడ్డకు హౌపోత పాలు గాని, తేనె, మీరు, గ్లూకోజ్ కలిపిన నీరు గాని, గేదె పాలు గాని, మరి ఏ ఇతర ద్రవ ఆహారం ఇవ్వకూడదు ఇలా ఇచ్చినచో బిడ్డ అనారోగ్యానికి గురై పోషకాహార లోపంతో వాషియర్కర్, మేరాస్మస్, అనే పోషకాహార లోపం గల వ్యాధులు వచ్చును, ఒక్కసారి శిశు మరణం కూడా సంభవించును. బిడ్డకు ఆరు నెలలు పూర్తయిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అన్నప్రాసం కల్పించి మెల్లగా రోజువారీ ఆహారం తో కొద్ది మోతాదులో అలవాటు చేయవలెను .దీనినే వీనింగ్ అంటారు.హౌ ప్రతి తల్లి, బాలింతలు, గర్భిణులు , ఇంట్లో ఉండే కుటుంబ సభ్యులు అందరూ కూడా ఈ విషయాన్ని తెలుసుకుని బిడ్డకు తల్లిపాలు ఇవ్వటకు ఆసక్తి చూపి బిడ్డ పెరుగుదలకు అభివృద్ధికి తోడ్పడి వలసినదిగా ప్రజల ను కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ అన్నపూర్ణ, మహిళా ఆరోగ్య కార్యకర్త: భారతి, అంగన్వాడీ వర్కర్ అంజలి,ఆశాకార్యకర్తసుహాసిని , ప్రజలు పాల్గొన్నారు.

# లంక గ్రామాల ప్రజలను తరలించడానికి అధికారులు సిద్ధం కావాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 03 : కృష్ణ నదికి వరద ప్రవాహం పెరుగుతున్నందున బాపట్ల జిల్లాలోని లంక గ్రామాల ప్రజలను తరలించడానికి అధికారులు సిద్ధం కావాలని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు తెలిపారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో శనివారం ఆయన విపత్తు నిర్వహణపై అత్యవసర టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కృష్ణానది పరివాహక మండలాల్లోని అధికారులంతా అప్రమత్తం కావాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. కృష్ణా నదికి ఎగువ ప్రాంతం నుంచి వరద నీటి ప్రవాహం పెరుగుతున్నందున వరద ముంపుపై హెచ్చరికలు వచ్చాయన్నారు. రిస్క్యూ ఆపరేషన్ చేపట్టాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులను తరలించడానికి అవసరమైన వాహనాల ఏర్పాట్లు, పునరావాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరాలకు అవసరమైన ఔషధాలు, 104, 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. రెండు



నెలలకు సరిపడా గ్యాస్ సిలిండర్లు, నిత్యవసర సరుకులు నిల్వ చేయాలని పౌరసరఫరాలశాఖ అధికారిని ఆదేశించారు. అత్యవసర పరిస్థితిలలో వరద నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అవసరమైన బోట్లు సిద్ధం చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. విపత్తు నుంచి బయటపడేలా అత్యవసరంగా చేపట్టే అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటింటా త్రివర్ణ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. ప్రజలలో దేశ భక్తి భావం పెరగడానికి తిరంగా యాత్ర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ నెల 13, 14 తేదీలలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల ఫోటోలకు నివాళులర్పించడం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహించాలన్నారు. ప్రజలలో జాతీయ భావం పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో.... ప్రజల సమస్యలు పరిష్కారం



రాయల్ జర్నలిజంరాయచోటి ఆగస్టు 3:రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం తమ క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కు తమ సమస్యలు విన్నవించేందుకు వందల మంది ప్రజలు తరలివచ్చారు. అన్నమయ్య జిల్లా నలు మూలల నుంచి ప్రజలు ఉదయం 9 గంటలకే ఇక్కడికి చేరుకుని వినతి పత్రాలతో బారులు తీరారు. ఉదయం 9 నుంచి సాయంత్రం వరకు ప్రజల కష్టాలు వింటూ మంత్రి మండిపల్లి వినతులు స్వీకరించారు. విజయవాడ నుంచి జిల్లాకు చేరుకున్న మంత్రివర్యులకు రోజురోజుకు అధిక సంఖ్యలో బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు సమర్పిస్తున్నారు.

# ముద్దాయి అరెస్ట్- రిమాండ్‌కు తరలింపు



రాయల్ జర్నలిజం,చెన్నూరు. ఆగస్టు. 3గత నెల 31వ తేదీ రాత్రి కడప ఏడు రోడ్ల కూడలిలో గాజులపల్లి శివనాథరెడ్డి అనే వ్యక్తిని కడప నబికోట్ కు రామ మోహన్ రెడ్డి బాకీ ఉన్నాడన్న నెపంతో దుర్భాషలాడి దూషించడం తో గాజులపల్లి శివనాథరెడ్డి మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన విధితమే, కాగా జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కడప డీఎస్పీ ఆధ్వర్యంలో చెన్నూర్ పోలీస్ స్టేషన్ ఇన్ ఛార్జ్ ఇన్స్పెక్టర్ టి నారాయణ యాదవ్ శనివారం ఉదయం 11 గంటలకు తమ సిబ్బందితో కలిసి రామ మోహన్ రెడ్డిని ఇర్కాన్ సర్కిల్ వద్ద అరెస్టు చేసి, అతని వద్ద నుండి .7000/-డబ్బులు, గాజులపల్లి శివనాథ్ రెడ్డి ల మధ్య జరిగిన ఫోన్ పే, జిరాక్స్ కాపీలు, మూడు ప్రామిసరి నోటు బాండ్స్ ను స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్ రిపోర్ట్ తో పాటు కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.

# నెంబర్ల కాలువ పనులు వేగవంతం

## మరో రెండు రోజుల్లో సాగునీరందిస్తాం: ఏఈ రత్న కిషోర్

రాయల్ జర్నలిజం ( కాకుమాను ) ఆగస్టు 03 : రైతులు ఖరీఫ్ సీజన్ సమీపించటంతో సాగునీరు అందక రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పైరులు నాటుకొని రెండు నెలల అయినా ఇప్పటివరకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విధితమే. అప్పాపురం ఛానల్ పరిధిలోని కొత్త కాలువ, నెంబర్లు కలిగిన కాలువ పనులు శనివారం నాటికి వేగాన్ని పంచుకున్నాయి. కాలువ మరమ్మత్తుల తో పాటు కొంతమేర పైరు పొలాలు ఉండటంతో కాలువలో గడ్డి మందు పిచికారి చేయకపోవడంతో కూలీలతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. చివరి దిగువ ప్రాంతానికి మరో రెండు రోజుల్లో అనగా సోమవారం నాటికి చివరి దహితంగానికి సాగునీటిని పూర్తిస్థాయిలో అందిస్తామని అధికారి తెలిపారు, ఇరిగేషన్ ఏఈ రత్న కిషోర్ వెంట ఉపాధికారి వలి ఉన్నారు.



# గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టం రద్దు.. త్వరలో కొత్త చట్టం..

*(మొదటి పేజీ తరువాయి)*

బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు.

**నిజమైన రైతులకు రుణాలు ఇవ్వాలి..**

ప్రకృతి వైపరీత్యాలు కూడా రైతులను చుట్టుముట్టడటంతో చేతికొచ్చిన పంట పాడవుతోందని, రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించినా రాబడి లేక అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నాడన్నారు. ఈ నేపథ్యంలో పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న నిజమైన రైతులకు రుణాలు ఇవ్వాలని, డిజిటైలేజేషన్ తో అక్రమాలకు తావులేకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రతి రైతు భూమిని వెబ్ ల్యాండ్‌లో పెట్టి గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆప్కాబ్ – డీసీసీబీ, సహకార సంఘాల ద్వారా మహిళా సంఘాలకు అధిక శాతం రుణాలను అందించాలన్నారు. అన్ని జిల్లాల్లో ఆప్కాబ్ మరియు డీసీసీబీ శాఖలను విస్తరించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే, సహకార బ్యాంకులకు మరియు సంఘాలకు రావల్సిన బకాయిలను అందజేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి శాఖల అడ్మినిస్ట్రేషన్‌లో తనకంటూ ఒక బ్రాండ్ ఉందని.. తాను సేవలందించే శాఖలకు మరింత వన్నె తీసుకురావడమే తన లక్ష్యమన్నారు. స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ.. సహకార వ్యవస్థలో కేంద్రం ఇటీవల చేపట్టిన సమీక్షలో ఏపీ మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం సహకార వ్యవస్థలో ఉన్న ఇబ్బందులను తొలగించడానికి డిజిటైజేషన్ చాలా అవసరమని, అధికారులంతా ఇందుకు తగినవిధంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. అంతకుముందు.. ఆప్కాబ్ ఆధ్వర్యంలో రూపొందించిన వాట్సప్ బ్యాంకింగ్ సేవలను మంత్రి ప్రారంభించారు. అలాగే, దరఖాస్తు మీద సంతకం చేసి ఇందులో మొట్టమొదటి సభ్యుడిగా చేరారు. అనంతరం 26 జిల్లాల అధికారుల నుంచి వాస్తవ పరిస్థితులు, సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సహకార, సెరీకల్చర్, మార్కెటింగ్ శాఖల స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.ఎస్.రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మన్ ఎ.బాబు, డీసీవోస్, 26 జిల్లాల డీసీసీబీ, డీసీఎంఎస్, పీఏసీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రామసముద్రం.ఆగస్ట్ 3 రాయల్ జర్నలిజం: మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీ నారేవారిపల్లె గ్రామంలో వర్షాల వల్ల అక్కడక్కడ నీరు నిలవ ఉండే క్రమంలో దోమలు వృద్ధి చెంది. ప్రజలకు జ్వరాలు వేపించకుండా ముందస్తు పారిశుధ్య కార్మికులు బ్లీచింగ్,మందులను స్ప్రేయింగ్ చేయించిన పంచాయతీ కార్యదర్శి ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి మన ఇళ్ల చుట్టు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయరాదని తెలిపారు. మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ



కార్యదర్శి బానుమూర్తి,సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ శైల భ్రమరాంబ మల్లిఖార్జునుడి సేవలో నారా భువనేశ్వరి.. పరమ శివుడికి రుద్రాభిషేకం


అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న నారా భువనేశ్వరికి ఆలయ ఈవో పెద్దిరాజు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అర్చకస్వాములు స్వామి అమ్మవార్ల విభూతి తిలకం భువనేశ్వరికి అందించగా, నుదిటిన తిలకధారణ చేసుకున్న భువనేశ్వరి రాజగోపురం ముందు బాగంలోని ధ్వజ స్థంభానికి నమస్కరించారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. భ్రమరాంభాదేవి అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఏఈవో హరిదాస్ స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. అర్చకులు వేదపండితులు వేదాశీర్వచనలు చేసి తీర్థప్రసాదాలనిచ్చి దీవించారు. నారా భువనేశ్వరితోపాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సతీమణి కూడా ఉన్నారు.మరోవైపు తన కోసం భక్తులను ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని నారా భువనేశ్వరి శ్రీశైలం పర్యటనకు ముందు అధికారులకు సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారిని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. తాను ఆలయానికి వస్తున్నట్లు ఎక్కువగా హడావిడి, హంగామా చేయవద్దంటూ భువనేశ్వరి శ్రీశైలం ఆలయ అధికారులకు తెలిపారు. అనంతరం దర్శనానికి వచ్చిన భువనేశ్వరి త్వరగా దర్శనం చేసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు ఇటీవలే సీఎం చంద్రబాబు నాయుడు కూడా శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్నారు. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మకు జలహారతి సమర్పించారు.

# నేడు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి



రామసముద్రం ఆగస్టు 3 రాయల్ జర్నలిజం : రామసముద్రం మండల గుంతల పేట గ్రామ సమీపాన వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆషాడ మాసం అమావాస్య రోజున ప్రతి సంవత్సరం వచ్చే అమ్మవారి జయంతి వేడుకలను ఆలయ నిర్వహణ తెలిపారు. ఉదయం అమ్మవారికి అభిషేకం విశేషాలంకరణ భక్తులకు దర్శన భాగ్యం అమ్మవారికి మహిళలు ఉపవాసముతో పొంగళ్ళు సమర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఆషాడవాసం అమావాస్య రోజున వచ్చే అమ్మవారి జయంతి ఎంతో పవిత్రమైనదని ఆరోజు అమ్మవారిని పూజించే వారికి సకల సౌభాగ్యాలు కలుగునని తెలిపారు.

# శ్రీ గెవితిమ్మరాయ స్వామికి పూజా కార్యక్రమాలు



రామసముద్రం ఆగస్ట్ 3 రాయల్ జర్నలిజం: మండలంలోని దిన్నిపల్లె సమీపంలో మోరు కొండలో వెలిసిన గెవితిమ్మరాయ స్వామి దేవాలయం నందు ఆలయ ప్రధాన పార్థసారథి బట్టర్, అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బోరు బావి వల్ల పొంచి ఉన్న ప్రమాదం



రామసముద్రం.ఆగస్ట్ 3 రాయల్ జర్నలిజం: రామసముద్రం దిగువపేటలో రోడ్డు పక్కన భూసాని కురప్పల్లె కి వెళ్లే దారిలో మూడు నాలుగు సంవత్సరాల నుండి నిరుపయోగంగా బోరు బావి ఉంది. దాన్ని పూడ్చకుండా అలాగే వదిలేశారు.పిల్లలు అటువైపే ఆడుకోవడానికి వెళ్తూ ఉంటారు.ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత అంటూ స్థానికులు వాపోతున్నారు.ఇప్పటివరకు ఎలాంటి ప్రమాదం జరగలేదు కాబట్టి,ప్రమాదం జరగకముందే అధికారులు వెంటనేబోరుబావిని పూడ్చివేయాలంటూ స్థానికులు కోరుకుంటున్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అక్బర్, సీత సింహాల పేర్లు మారాయి..

న్యూఢిల్లీ : పశ్చిమ్ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులో అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం త్రీవ వివాదానికి దారితీసిన విషయం విదితమే.తాజాగా వాటి పేర్లు సూరజ్, తాన్యాగా మారుస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సింహాల పేర్లు మార్చడంతో ఈ కేసు వివాదం ఇంతటితో ముగిసినట్లు అదనపు అడ్వకేట్ జ్యోతి చౌదరి పేర్కొన్నారు. త్రిపుర నుంచి బెంగాల్‌కు అప్పగించే సమయంలో సింహాలు ఈ పేర్లు కలిగిఉన్నాయని రుజువయ్యిందన్నారు. సింహాల పేర్లు మారడంతో విశ్వహిందూపరిషత్ (వీహెచ్‌పీ) హర్షం వ్యక్తం చేసింది.జంతువుల మార్పిడి కార్యక్రమంలో భాగంగా బెంగాల్ అధికారులు ఫిబ్రవరి 12న త్రిపురలోని సిపాహీజలా జులాజికల్ పార్కు నుంచి రెండు సింహాలను శిలిగుడి సఫారీ పార్కుకి తీసుకొచ్చారు. అక్బర్, సీత పేర్లు కలిగిన ఆ మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచారు. దీనిపై విశ్వహిందూపరిషత్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర అటవీశాఖ అధికారులే వాటికి ఆ పేర్లు పెట్టారని.. అవి హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించింది. వెంటనే వాటి పేర్లను మార్చాలని డిమాండ్ చేసింది. ఈ వ్యవహారంపై కోర్టు సైతం ఆగ్రహం వ్యక్తంచేసింది. వాటి పేర్లు మార్చాలని బెంగాల్ ప్రభుత్వానికి మౌఖికంగా సూచించింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చడంతో ఈ వివాదానికి తెరపడింది.

# మీరు గ్రేట్ సార్.. ప్రభుత్వ పాఠశాలలో రోజూ పాఠాలు నేర్పుతున్న తహసీల్దార్..!



నల్గొండ : రోజూ వారి విధులు సక్రమంగా నిర్వర్తించకుండా తప్పించుకునేందుకు కొందరు ఉద్యోగులు సాకులు వెతుక్కోవడం మనకు తెలిసిందే. కానీ సేవ చేయాలనే తపన ఉంటే..ఏ పనైనా కష్టంగా కాకుండా ఇష్టంగా చేయవచ్చునని నిరూపిస్తున్నాడు ఓ ప్రభుత్వ అధికారి.నిత్యం విధుల్లో బీజీగా ఉండే ఆ అధికారి మాత్రం.. తన పని వేళలకు ముందు పాఠశాలలో బాలికలకు టీచింగ్ చేస్తున్నారు. టీచర్ అవతారం ఎత్తిన ఆ తహసీల్దార్%ొ% ఎవరో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.గద్వాల్ జిల్లా గట్టు గ్రామానికి చెందిన ముందరేటి శ్రీనివాస్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు. చదువుపై ఉన్న ఇష్టంతో కష్టపడి డిగ్రీ, బీఇడీ పూర్తి చేశాడు. పదేళ్ల క్రితం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించారు. టీచర్ ఉద్యోగంతో శ్రీనివాస్ సంతృప్తి చెందలేదు. ప్రజా సేవ చేయాలని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు. మొదటి ప్రయత్నంలోనే శ్రీనివాస్ తహసిల్దార్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పలు మండలాల్లో తహసీల్దార్‌గా ఆయన పని చేశాడు. ఇటీవల ప్రభుత్వం జరిపిన బదిలీల్లో శ్రీనివాస్ నల్లగొండ జిల్లా చందంపేట తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తహసిల్దార్ గా శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆరాతీశాడు. అయితే పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ లేరని బాలికలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పాఠశాలకు రెగ్యులర్ టీచర్ల ఎంపిక జరిగేంత వరకు ఇంగ్లీష్ టీచింగ్ చేస్తానని బాలికలకు భరోసా ఇచ్చారు.

**టీచర్‌గా తహసీల్దార్ :** ఇచ్చిన మాట ప్రకారం.. తహసీల్దార్‌గా భూ సమస్యలతోపాటు ఇతర సమస్యలను అదిగమిస్తూనే శ్రీనివాస్ కార్యాలయ పనివేళలకు ముందు సమయాన్ని పాఠశాలకు కేటాయించి బాలికలకు బోధన చేస్తున్నారు. నిత్యం వీధులతో బిజీగా ఉంటూనే బాలికలకు విద్యా బోధన చేస్తుండటంతో తహసిల్దార్ శ్రీనివాస్‌ను విద్యార్థినిల తల్లిదండ్రులు, స్థానికులు అభినందిస్తున్నారు.

# వేడెక్కిన విశాఖ తీరం.. ఎమ్మెల్సీ ఎన్నికల సమరం



విశాఖపట్నం: మొన్నటి ఎన్నికల ఫలితాలతో నిరాశా నిస్పృహలతో..పీకల్లోతు కష్టాలలో పాతుకుపోయిన వైసీపీ కాస్త పుంజుకోవడానికి ఓ ఛాన్స్ వచ్చింది.వచ్చే ఎన్నికలలో పార్టీని బలోపేతం చేసేందుకు,మళ్లీ పోయిన ప్రతిష్ఠ రాబట్టుకోవడానికి వైఎస్ జగన్ సాయశక్తులా కృషిచేస్తున్నారు. తాము ఇంకా ప్రజలతోనే ఉన్నామని నిరూపించుకునేందుకు..అవసరమైతే ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు సైతం వెనకాడకూడదని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది.ఇప్పుడు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రూపంలో వైసీపీకి మంచి అవకాశం వచ్చింది. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఈ నెల 30న జరగనుంది. ఆగస్టు 13న నామినేషన్ల స్వీకరణకు తుది గడువు. సెప్టెంబర్ 3న కౌంటింగ్ అదే రోజు ఫలితాల వెల్లడి ఉండనుంది. ఇప్పటికే వైఎస్ జగన్ వ్యూహాత్మకంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యన్నారాయణ పేరును ప్రకటించారు. ముందుగా మాజీ మంత్రి అమర్ నాథ్ ను అనుకున్నప్పటికీ బాగా ఆలోచించి బొత్స పేరును ఖరారు చేశారు.

### బొత్సకు పోటీ ఎవరు?

ఎన్టీయే కూటమి తమ అభ్యర్థి కోసం కసరత్తు ముమ్మరం చేస్తోంది. వైసీపీ అభ్యర్థి గా సీనియర్ నేత బొత్స సత్యన్నారాయణను ఈ ఎన్నికలలో ధీటుగా ఎదుర్కొనే నేత ఎవరు ? కూటమిలో అంత సత్తా ఉన్నఅభ్యర్థి ఎవరు అని తర్జనభర్జన పడుతున్నారు. అయితే కూటమి తరపున పోటీ చేసేందుకు చాలా మందే ఉన్నా.. బరిలో ముగ్గురు నిలిచారు. వారిలో ఎవరిని ఎంపిక చేయనున్నారో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి నిర్ణయం తీసుకోనున్నారు. ఇక తమ లీడర్లు ఎవరిని ఎంపిక చేస్తారా అని అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.

### గండి బాబ్జీ పేరు దాదాపు ఖరారు?

విశాఖ పట్నం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడిగా ఉన్న గండి బాబ్జీ పేరు దాదాపు ఖరారు కావచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే టీడీపీ తరపున గత అసెంబ్లీ ఎన్నికలలో టిక్కెట్ ఆశించి భంగపడ్డారు గండి బాబ్జీ. ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీటు ఇస్తామని చంద్రబాబు నుంచి స్పష్టమైన హామీ తీసుకున్నట్లు సమాచారం. స్థానికంగానూ గండి బాబ్జీకి మంచి పేరు ఉంది. వైసీపీ నేత బొత్సను ధీటుగా ఎదుర్కొనే సత్తా ఉన్న నేతగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఈ రేసులో కూటమి నుంచి సీతంరాజు సుధాకర్, అనకాపల్లి టీడీపీ నేత షీలా గోవింద్, మైనారిటీ నేత నజీర్, సీనియర్ నేత దాడి వీరభద్రరావులు సైతం ఎమ్మెల్సీ టిక్కెట్ ఆశించే లిస్టులో ఉన్నారు.

### వైసీపీ బలమే ఎక్కువ

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో పదకొండు స్థానాలు భర్తీ కావలసి ఉంది. అక్కడ వైసీపీ బలమే ఎక్కువ. మొత్తానికి అక్కడ ఎనిమిది వందల నలభై ఒక్క ఓట్లు ఉన్నాయి. అందులో ఆరువందల పదిహేను ఓట్లు ఒక్క వైసీపీకే ఉన్నాయి. కాగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి సభ్యులకు అంతా కలిపి రెండు వందల పదేహేను ఓట్లు మాత్రమే ఉన్నాయి. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 12 మంది కార్పొరేటర్లు వైసీపీకి రాజీనామా చేశారు. ఇంకా మరిన్ని వలసలు ఉండొచ్చని టీడీపీ కూలమి భావిస్తోంది. సరిగ్గా ఇలాంటి సమయంలో బొత్స లాంటి సీనియర్ నేత మాత్రమే ఇలాంటి ఒత్తిడిని తట్టుకుని నిలబడగలరని వైసీపీ వర్గాలు బావిస్తున్నాయి.

### ఇరు పక్షాలకూ ప్రతిష్టాత్మకం

వైసీపీ శ్రేణులు ఎలాగైనా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించుకుని ఇంకా తమ హవా ఏ మాత్రం తగ్గలేదని నిరూపించుకోవాలని వైసీపీ చూస్తోంది. అందుకు ఇదే సమయమని భావిస్తోంది. ఆ దిశగా తమ కార్పొరేటర్లు,జెడ్పీటీసీలు, ఎంపీటీసీలను సమాయాత్తం చేస్తోంది. అధికార కూటమి కూడా వైసీపీకి మరోసారి దెబ్బకొట్టి మరోసారి తమ సత్తా చూపాలని ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను భావిస్తోంది.

# పెరిగిపోతున్న యాష్ పాండ్ నిల్వలు.. ఆదాయం బూడిద పాలేనా..?



పాల్వంచ: పాల్వంచ కేటీపీఎస్ 5,6 దశల్లో ప్రతిరోజు బొగ్గు మండించడం ద్వారా వచ్చే బూడిద యాష్ పాండ్ నిల్వలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. 5,6 దశల్లో కేటీపీఎస్ ప్లాంట్ లో ప్రతిరోజు 23 వేల మెట్రిక్ టన్నుల బొగ్గును మండిచ్చగా 1100 మెట్రిక్ టన్నుల బూడిద వస్తుంది. 23,000 టన్నుల బొగ్గు మండించి విద్యుత్ ఉత్పత్తి అవసరాల కోసం ఉపయోగిస్తారు. ఇలా బొగ్గును మండించే క్రమంలో దాదాపుగా 11,000 మెట్రిక్ టన్నుల బూడిద ఉత్పత్తి అవుతుంది. ఈ బూడిదను సిమెంట్ ఫ్యాక్టరీలు , ఇటుక బట్టీల వంటి పరిశ్రమలకు అమ్మకాలు చేస్తూ ఆదాయం కేటిపిఎస్ యాజమాన్యం సమకూర్చుకుంటుంది. కానీ రోజుకి బూడిద అధికంగ టన్నుకు 304 పైనే ధర పలుకుతుంది. అలాంటిది కేటీపీఎస్ నుంచి వచ్చిన ఏడు కోట్ల బూడిద యాష్ పాండ్ నిలువలు 5,6 దశల ప్లాంట్ల వద్ద పేరుకుపోయి ఉన్నాయి. కేటీపీఎస్ 5, 6 దశలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై దశాబ్ద కాలమైన బూడిదని మాత్రం 2017 ఏడాది నుంచి నిల్వ చేయడం చేస్తున్నారు. ప్రారంభంలో యాష్ పాండ్ బూడిదను స్థానికంగా ఉన్న చిన్న పరిశ్రమల అవసరాల నిమిత్తం పూర్తి ఉచితంగా కేటీపీఎస్ యాజమాన్యం ఇచ్చేవారు. ఆ తర్వాత 2018 ఏడాదిలో టన్నుకు రూమ్ 10 జీఎస్టీ కేటాయించి చెల్లింపులు చేసిన వారికి అందజేశారు. క్రమంగా యాష్ పాండ్ కు రోజు రోజుకి డిమాండ్ పెరిగిపోవడంతో ధరలను పెంచి అమ్మకాలు జరిపింది.

### ప్రస్తుతం యష్ పాండ్ ధరలు

యాష్ పాండ్ బూడిద ను కేటీపీఎస్ యాజమాన్యం ధరలలో విక్రయించి ఆదాయంసమకూర్చుకుంటుంది. ధరలపట్టుకను పరిశీలిద్దాం 2017 ఏడాది లో ఉచితంగా ఇవ్వడం జరిగింది 2018 టన్నుకు రూ. 10 జీఎస్టీ తో మొదలుపెట్టి 2019 నుండి 2021 వరకు రూ. 65 చొప్పున ఇచ్చింది. 2022 లో తమకు వంద రూపాయల చెల్లించిన వారికి అందజేశారు, 2023 నాటికి తనకు రూ.304 పైనే చెల్లించిన వారికి అందజేశారని ఆరోపణలున్నాయి. ఇలా ధరలు డిమాండ్ ఉన్నప్పటికీ ఏడు కోట్ల టన్నుల యాష్ పాండ్ నిల్వలు ఉంచి ఆదాయానికి గండి కొడుతున్నారని కేటీపీఎస్ యాజమాన్యంపై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి 5, 6 దశలలో ఉత్పత్తి అవుతున్న యాష్ పాండ్ లో ఉన్న ఏడు కోట్ల టన్నుల యాష్ పాండ్ అమ్మకాలు జరిపి,కే టి పి ఎస్ ఆదాయాన్ని మరింతగా పెంచాలని తద్వారా ప్రభావిత ప్రాంతాల్లో గ్రామాల అభివృద్ధికి కేటాయింపు చేయాలని స్థానికులు,నాయకులు కోరుతున్నారు.

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా కమలా హారీస్ ఖరారు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా భారత సంతతికి చెందిన కమలా హారీస్ ఖరారయ్యారు. దీంతో నవంబర్ 7న జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (78)తో ఆమె పోటీ పడబోతున్నారు.పార్టీ అభ్యర్థిత్వం కోసం కావాల్సిన ప్రతినిధుల ఓట్లను వర్చువల్ రూల్ కాల్‌లో ఆమె సాధించినట్లు డెమోక్రటిక్ నేషనల్ కమిటీ చైర్ జేమ్ హరిసన్ తాజాగా అధికారికంగా ప్రకటించారు.ఈ క్రమంలో అమెరికా అధ్యక్ష నామినీగా కమలా హారీస్ పేరు ప్రకటించడం లాంఛనమైంది. డెలిగేట్ ల ఓటింగ్ ప్రక్రియ సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉంది. అయితే, ఇప్పటికే మెజార్టీ ఓట్లను పొందినట్లు జేమ్ హారిసన్ వెల్లడించారు. చికాగోలో ఈ నెలాఖరున జరగనున్న కన్వెన్షన్ లో ఉపాధ్యక్షురాలు కమలా హారీస్ కోసం ర్యాలీ చేపట్టి తమ బలం ప్రదర్శిస్తామని ఆయన చెప్పారు.పార్టీ అభ్యర్థిని ఎన్నుకునేందుకు డెమోక్రాట్ల ప్రతినిధులు ఈ మెయిల్ ద్వారా ఓటింగ్ వేశారు. గురువారం ప్రారంభమైన ఈ ఓటింగ్ సోమవారం సాయంత్రం ముగియనుంది. అయితే, తన ఉపాధ్యక్ష అభ్యర్థిని కమలా హారీస్ ఇంతవరకు ఎంపిక చేసుకోకపోవడం గమనార్హం. ఈ వారాంతంలో ఆమె నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోంది. అధికార నామినేషన్ ఆగస్టు 7తో ఖరారు కానుంది. నామినేషన్ కోసం ఇప్పటి వరకు ఆమెకు పోటీలో దరిదాపుగా ఎవరూ లేరు.తాజా పరిణామాలపై కమలా హారీస్ స్పందిస్తూ.. డెమోక్రాటిక్ అధ్యక్ష అభ్యర్థిగా ఎన్నికైనందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. దేశం పట్ల ప్రేమతో, ఉత్తమమైన దానికోసం పోరాడే వ్యక్తులను ఒక్కటి చేయడమే తన ప్రచార ఉద్దేశమని తెలిపారు. తాము తమ దేశాన్ని ప్రేమిస్తామని, అమెరికా వాగ్దానాన్ని విశ్వసిస్తామని కమలా హారీస్ పేర్కొన్నారు. ఈ నెలలో చికాగోలో తాము సమావేశం అవుతామని, అందరం ఒక్కపార్టీగా నిలబడతామని వివరించారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమాన్ని వేడుకగా చేసుకుంటామన్నారు.రానున్న ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు కమలా హారీస్. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఓ ప్రధాన పార్టీ నుంచి అభ్యర్థిగా పోటీ చేయనున్న ఇతర దేశాల మూలాలున్న మహిళగా కమలా హారీస్ చరిత్రకెక్కనున్నారు. మరోవైపు, రిపబ్లికన్ పార్టీ తరపున డొనాల్డ్ ట్రంప్ బరిలో ఉన్న విషయం తెలిసిందే. ఆయన కూడా ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఇటీవల ట్రంప్.. కమలా హారీస్ జాతీయతపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన విషయం తెలిసిందే.

# వరుణుడికి ఆదేశమిచ్చిన బంగాళాఖాతం.. ఏపీలో అప్పటిదాకా కుండపోత వానలే!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలను జారీ చేస్తోంది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.పశ్చిమ బెంగాల్ సమీపంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా పయనించి వాయుగుండంగా మారనుందని ఐఎండి తెలిపింది.

**ఏపీలో వర్షాలు:** దీంతో నేటి నుంచి ఈనెల 6వ తేదీ వరకు ఏపీ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా ఏపీలో అనేక జిల్లాలలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేస్తోంది. అయితే ఈరోజు మాత్రం ఏపీలో అనేక జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురవనున్నాయి.

**ఈ జిల్లాలలో వర్షాలు :** శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్య సాయి, అనంతపురం, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలలో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. వర్షాలకురిసే జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**ఏపీలో గోదావరి నదికి వరద:** అంతేకాదు అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మరోవైపు ఏపీలో గోదావరి నదికి వరద కొనసాగుతుంది. అయితే వరద ఉధృతి కాస్త తగ్గింది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి కి మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. ధవళేశ్వరం వద్ద గోదావరి స్థిరంగా కొనసాగుతుంది.

**కృష్ణా నదికి వరదలు :** అయినప్పటికీ ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉధృతి మళ్ళి పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక మరోవైపు కృష్ణా నదికి వరద కొనసాగుతున్న క్రమంలో శ్రీశైలంలో ఉన్న 10 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# దర్శన సమయంపై భక్తులకు ఈవో కీలక సూచన - ఇక నుంచి..!




అమరావతి : తిరుమలకు వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచన చేసింది. భక్తులు అనవసరంగా వేచి ఉండకుండా ఉండేందుకు ఎస్ఈడీ టికెట్స్, ఎస్ఎస్‌డీ టోకెన్లపై కేటాయించిన సమయాన్ని పాటించాలని టీటీడీ ఈవో శ్యామలరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.చాలా మంది భక్తులు తమ ఎస్ఎస్‌డి టోకెన్‌లు మరియు ఎస్ఇడి టికెట్లపై కేటాయించిన సమయం కంటే చాలా ముందుగా దర్శనానికి రావడంతో, వారు చాలా గంటలు వేచి ఉండవలసి వస్తోందన్నారు.

**సమయానికి రండి :** టిటిడి గత కొన్ని రోజులగా భక్తుల టోకెన్లు లేదా టికెట్లపై పేర్కొన్న విధంగా వారికి కేటాయించిన సమయంలో మాత్రమే దర్శన క్యూ లైన్లలోకి ప్రవేశించడానికి అనుమతిస్తోంది. కానీ, ఇప్పటికీ చాలా మంది భక్తులు చాలా ముందుగానే తిరుమలకు వచ్చి ఆరుబయట వేచి ఉండి ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. డయల్ యువర్ ఈఓ కార్యక్రమం ద్వారా, భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా సమయపాలన పాటించాలని టీటీడీ ఈవో విజ్ఞప్తి చేశారు.

**తాజా నిర్ణయం :** తిరుమలలో భక్తుల సమాచారం కోసం ఇప్పటికే తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌తో సహా మొత్తం ఐదు భాషల్లో ప్రకటనలు చేస్తున్నామని చెప్పారు. ఈ రోజు నుంచి తిరుపతి రైల్వేస్టేషన్, బస్టాండ్‌లతో పాటు శ్రీనివాసం, విష్ణు నివాసం, అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద కూడా కూడా భక్తుల సమాచార నిమిత్తం ప్రకటనలు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. భక్తులు క్యూ లైన్ల వెలుపల వేచి ఉండకుండా, తిరుపతిలోని స్థానిక ఆలయాల సందర్శన లేదా తిరుమలలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించవచ్చని ఈవో తెలిపారు.

**భక్తుల సౌకర్యాలపై :** ఈవో శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీమతి గౌతమితో కలిసి తిరుమలలోని పలు ప్రాంతాలను పరిశీలించి, పారిశుధ్య పనులను పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మొదట అన్నమయ్య భవనంలోని ఏపిటిడిసి నడుపుతున్న హోటల్‌ని, పిఏసి-2, మాధవ నిలయాన్ని పరిశీలించి, నిర్మాణంలో ఉన్న కొత్త పిఏసి -5ని కూడా తనిఖీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఉండేలా నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు

# ఉచిత ఇసుక అమలు పై చంద్రబాబు తాజా ఆదేశాలు..!



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుక గందరగోళం పై కీలక నిర్ణయం తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత ఇసుక అందుబాటులోకి తీసుకొస్తూ నిర్ణయం తీసుకున్నారు.అయితే, ఉచిత ఇసుక అమలులో కొన్ని ప్రాంతాల్లో గందరగోళం కొనసాగుతోంది. స్థానికంగా ఫిర్యాదులు వస్తున్నాయి. రవాణా ఛార్జీలతో పాటుగా తమకు ఇసుక ఇవ్వటం లేదనే వినియోగదారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో, తాజాగా అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేసారు.

**చంద్రబాబు సూచనలు :** ఉచిత ఇసుక విధానంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని గనుల శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రవాణా చార్జీల విషయంలో నెలకొన్న గందరగోళం, రీచ్‌ల వద్ద వాహనాల బారులు తీరడం, లైన్‌లో ఉన్నా తమకు ఇసుక ఇవ్వలేదంటూ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేయడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయో నిశితంగా పరిశీలించి పరిష్కారం చూపాలని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ఎంకే మీనాను ఆదేశించారు.

**అధికారుల నివేదిక :** మంత్రి కొల్లు రవీంద్ర, ఆ రెండు విభాగాల ముఖ్యకార్యదర్శి మీనాతో చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిసింది. మీనా ఇటీవల తూర్పుగోదావరి జిల్లా పెండ్యాల, కోనసీమ జిల్లా రావులపాలెం ఇసుక రీచ్‌లను పరిశీలించారు. ఆ సందర్భంగా అక్కడున్న వినియోగదారులు, ట్రక్కుల యజమానులతో మాట్లాడారు. ఈ విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు.. రీచ్‌లను పరిశీలించి ఏ సమస్యలు కనిపెట్టారని ఆరాతీసినట్లు తెలిసింది. ఆన్‌లైన్ పర్మిట్లు ఉన్నవారు, లేనివారు స్టాక్‌పాయింట్ల వద్దకు రావడంతో పోటీ విపరీతంగా పెరిగిపోయిందని, వాహనాల క్యూ ఊహించని రీతిలో ఉంటోందని మీనా నివేదించారు.

**సీఎం తాజా ఆదేశాలు :** కాగా, అధికారులు వీలైనంత మేరకు ఇసుక స్టాక్‌పాయింట్లకు వెళ్లి సమస్యలు తెలుసుకుని, చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఉచిత ఇసుకను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఎక్కడా ఫిర్యాదులకు అవకాశం లేకుండా అందుబాటులో ఉంచాలని నిర్దేశించారు. స్టాక్ పాయింట్ వద్దకు వచ్చే వారి విషయం నుంచి రవాణా వరకు ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ సేల్.. తేదీలు, కార్డ్ ఆఫర్లు ఇవే..

న్యూఢిల్లీ : ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరో సేల్‌కు సిద్ధమైంది. ఇటీవల ప్రైమ్ మెంబర్ల కోసం ప్రత్యేకంగా ప్రైమ్ డే సేల్ నిర్వహించిన ఆ సంస్థ.అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ సేల్ నిర్వహించనుంది. ఆగస్టు 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ సేల్ జరగనుంది. ప్రైమ్ కస్టమర్లకు 6వ తేదీ అర్ధరాత్రి నుంచి, సాధారణ కస్టమర్లకు మధ్యాహ్నం నుంచి ఈ సేల్ అందుబాటులోకి రానుంది.సేల్‌లో ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు, ఈఎంఐ లావాదేవీలపై 10 శాతం డిస్కౌంట్ పొందొచ్చు. ఈ సేల్‌లో మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఇతర గృహోపకరణాలు, అలెక్సా డివైజులపై డిస్కౌంట్లు అందివ్వనున్నట్లు అమెజాన్ పేర్కొంది.

ఇప్పటికే దీనికి సంబంధించి వెబ్‌సైట్‌లో బ్యానర్‌ను సిద్ధం చేసింది. మొబైల్స్‌పై 40 శాతం, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై 80 శాతం, ఫ్యాషన్ ఉత్పత్తులపై 70 శాతం వరకు డిస్కౌంట్ అందించనున్నట్లు అమెజాన్ పేర్కొంది. స్మార్ట్‌టీవీలు, ప్రొజెక్టర్లు, వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లపైనా డిస్కౌంట్లు ఉంటాయని తెలిపింది. ఉత్పత్తుల వారీగా ఆఫర్ల వివరాలు త్వరలో రివీల్ కానున్నాయి.

# పడుతున్న మార్కెట్లలోనూ పరిగెడుతున్న అనిల్ అంబానీ స్టాక్.. మీరూ కొన్నారా..?




న్యూఢిల్లీ : గడచిన రెండు రోజులుగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడుకుల మధ్య నష్టాలను చవిచూస్తున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి రానున్న వారంలో ఆర్బీఐ పాలసీ మీటింగ్ ఉన్నందున దీనికి ముందు మార్కెట్లు కొంత జాగ్రత్తలో ముందుకు సాగుతున్నాయి.ఈ క్రమంలో భారతీయ ఈక్విటీ మార్కెట్‌లో భూకంపం వచ్చినప్పటికీ.. ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లలో శుక్రవారం రాకెట్ దూకుడు కనిపించింది. వాస్తవానికి ఇటీవలి కాలంలో అనిల్ అంబానీకి చెందిన అనేక కంపెనీ షేర్ల పరిస్థితి సైతం ఇలాగే ఉంది. వాస్తవానికి ఈవారం దేశీయ స్టాక్ మార్కెట్ల ముగింపు రోజున సెన్సెక్స్ సూచీ ఏకంగా 856 పాయింట్లు నష్టపోయినప్పటికీ రిలయన్స్ పవర్ షేర్లు మాత్రం వీటికి పూర్తిగా భిన్నంగా 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి రూ.35.57 వద్ద స్థిరపడింది. వాస్తవానికి ఇది 52 వారాల సరికొత్త గరిష్ఠం.వాస్తవానికి కంపెనీ షేర్ల ధర 23 మే 2008న రూ.274.84 వద్ద ఉన్నాయి. దీని తర్వాత రిలయన్స్ పవర్ స్టాక్ 99 శాతం ధరలో పతనాన్ని చూసి ఏకంగా రూ.1.13కి చేరాయి. అయితే అక్కడి నుంచి స్టాక్ తేరుకుని గడచిన నాలుగేళ్లలో 2960 శాతం పెరుగుదలను నమోదు చేసింది. అలాగే గడచిన 9 రోజుల్లో ఇన్వెస్టర్లకు 29 శాతం రాబడిని స్టాక్ అందించింది. అయితే ప్రస్తుతం రిలయన్స్ పవర్ స్టాక్ ధర ఒక్కోటి మార్కెట్లో రూ.34.57 వద్దకు చేరుకోవటంతో ఇన్వెస్టర్లు భారీగా లాభాలను చవిచూస్తున్నారు. ఇన్నాళ్లుగా ఎదురుచూసిన పెట్టుబడిదారులకు కంపెనీ షేర్లు ఊహించని పెరుగుదలను అందిస్తున్నాయి.కేవలం ఏడాది కాలంలో రిలయన్స్ పవర్ షేర్లు 90% కంటే ఎక్కువ పెరిగాయి. ఆగస్టు 2, 2023న అనిల్ అంబానీ పవర్ కంపెనీ షేర్లు రూ.18.17 వద్ద ఉండగా.. ప్రస్తుతం అవి మార్కెట్లో ఆగస్ట్ 2, 2024న రూ.34.57కి చేరుకున్నాయి. గత 5 నెలల్లో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 70% పెరుగుదలను నమోదు చేశాయి. ఈ ఏడాది ఇప్పటివరకు రిలయన్స్ పవర్ షేర్లు 45% పెరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జనవరి 1, 2024న కంపెనీ షేర్లు రూ.23.95 వద్ద ఉన్నాయి.

# 'మినిమమ్' బ్యాలెన్స్..!




అమరావతి : కనీస నిల్వలు పాటించని సేవింగ్స్ అకౌంట్ ఖాతాదారుల నుండి బ్యాంకులు జరిమానా పేరుతో భారీగా సొమ్ము వసూలు చేయడం దారుణం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మినహా పదకొండు ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాల్లో కనీస నిల్వను నిర్వహించడంలో విఫలమైనందుకు ఖాతాదారుల నుండి రూ.2,331 కోట్లు వసూలు చేశాయని కేంద్ర ఆర్థిక శాఖ పార్లమెంటుకు నివేదించింది.అంతకు ముందు ఏడాది అంటే 2022-23లో రూ. 1,855 కోట్లు పిండుకోగా ఇప్పుడు 25.63 శాతం అదనంగా ఈ బ్యాంకులు గుంజుకున్నాయన్నమాట. గత మూడేళ్లలో కనీస నిల్వను నిర్వహించనందుకు ఖాతాదారుల నుండి రూ.5,614 కోట్లు వసూలు చేశాయి. ఈ విధంగా ఖాతాదారుల నుండి జరిమానా పేరిట డబ్బు అప్పనంగా కొట్టేయడం బ్యాంకులకు తగని పని. కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలను ఉదారంగా మాఫీ చేస్తున్న బ్యాంకులు సామాన్యుల నుండి ఇలా గోళ్లూడగొట్టి వసూలు చేయడం అమానుషం. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ మాత్రం 2019-20 నుంచి కనీస బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయని ఖాతాదారులపై జరిమానా విధించడాన్ని నిలిపివేయడం కొంత ఊరట కలిగించే విషయం. ప్రభుత్వ రంగ బ్యాంకుల సంగతిలా వుంటే రకరకాల రూపాల్లో జనం సొమ్ము కొల్లగొట్టే ప్రయివేటు బ్యాంకులు తమ ఖాతాల్లో కనీస నిల్వలు ఉంచడంలో విఫలమైతే ఖాతాదారుల నుంచి భారీ మొత్తాలను వసూలు చేస్తున్నాయి. ఆ విధంగా బ్యాంకులు సేవింగ్స్ ఖాతాదారుల నుండి ఈ రూపంలో సొమ్ము లూటీ చేయడం అమానుషం.బ్యాంకుల్లో సేవింగ్స్ ఖాతా తెరిచేది పేదలు, సామాన్య మధ్యతరగతి వారేనని వేరుగా చెప్పనక్కరలేదు. అంతే కాదు! వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు, రాయితీలు పొందడానికీ బ్యాంకు ఖాతా తప్పనిసరి అంటూ జనం చేత వాటిని తెరిపించేది ప్రభుత్వ అధికారులు లేదా వాటి ప్రమోటర్లే కదా! నరేంద్ర మోడీ తొలిసారి ప్రధాని అయిన సందర్భంలో విదేశాల్లోని నల్లధనాన్ని ప్రజల ఖాతాలో వేస్తామని సాగించిన భారీ ప్రచారాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుంటే ఈ పాపంలో పాలకుల పాత్ర ఎంతుందో విదితమవుతుంది. ఆనాటి జన్‌ధన్ ఖాతాల హడావుడి కూడా ఎవరూ మర్చిపోలేరు. ఒకవైపున సర్కారువారే ఖాతాలు తెరిపించి వాటికి అనుసంధానంగా ఇన్సూరెన్స్ కూడా జత చేసి ఆ ప్రీమియంను ఖాతాదారుల నుండి వసూలు చేసిన విషయం చాలా మందికి అసలు తెలియనే తెలియదు. ఈ రూపంలో ఏటా ప్రీమియం కత్తిరింపు జరిగి కనీస నిల్వ తరిగిపోయిన ఖాతాదారులు కోకొల్లలు. ఇది కూడా బ్యాంకులు చేస్తున్న మరోవిధమైన లూటీయే కదా! పొదుపు ఖాతా నిర్వహణకు ఆ యా బ్యాంకులకు ఓవర్‌హెడ్స్ రూపంలో కొంత ఖర్చయ్యేమాట నిజమేకానీ వారు జరిమానా పేరిట గుంజుతున్నంత మొత్తమైతే అవ్వదన్నది నిర్వివాదాంశం.అన్నిటి ధరలు విపరీతంగా పెరిగిపోతుండగా మరోవైపున ప్రజల ఆదాయాలు తరిగిపోతున్నాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ధరలు, నిరుద్యోగం అన్న రెండు ప్రధానాంశాలే ఇటీవలి సాధారణ ఎన్నికల్లో ప్రభావితం చేశాయని పలు సర్వేలు నిగ్గు తేల్చాయి. ఇటువంటి నేపథ్యంలో ప్రజలు బ్యాంకుల్లో పొదుపు చేయడం అనేది ఓ మిలియన్ డాలర్ల ప్రశ్న లాంటిది. ఏడాదికేడాది ప్రజల పొదుపు తరిగిపోతున్నదని కేంద్ర గణాంకాల సంస్థ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రతికూల పరిస్థితుల్లో ప్రజల్లో పొదుపు పట్ల అవగాహన కలిగించి, ఆసక్తి పెంచడం బ్యాంకులు, అంతకు మించి ప్రభుత్వమూ చేపట్టవలసి వుంది. ఆ పని మానేసి కనీస ఖాతా నిల్వ లేదనో ఇంకో పేరుతోనో ప్రజలపై భారాలు వేస్తూ పోతే అసలు బ్యాంకు గడపనెక్కడానికే జనం భయపడే స్థితి దాపురించే ప్రమాదముంది. 2008లో ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం భారతదేశాన్ని అంతలా దెబ్బ తీయకపోవడానికి మన బ్యాంకింగ్ రంగమూ, ద్రవ్య నిర్వహణా వ్యవస్థల పటిష్టత ఒక ముఖ్య కారణమని విశ్లేషకులు నిర్ధారించారు. మన బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా పటిష్టపరుచుకోవాలి. ఇంకా ఎక్కువ మందిని వాటి పరిధిలోకి తేవడం ఎంతో అవసరం. ప్రజల్లో పొదుపు పట్ల ఆసక్తి పెంచేందుకు తగు ప్రోత్సాహకాలివ్వాలి తప్ప బ్యాంకులు రకరకాల పేర్లతో జరిమానాలు విధించడం ఇప్పటికైనా మానుకోవాలి.

# మంచినీటి చేప.. సాగరంలో కాపురం!



న్యూఢిల్లీ : పరిస్థితులకు తగ్గట్టుగా తనను తాను మలుచుకుంటున్న వైనం'జలేబీ'లో వచ్చిన మార్పులపై పరిశోధకుల ఆశ్చర్యం జలేబీ(తిలాపియా) చేపకు దేశంలో ఉన్న డిమాండ్ అంతాఇంతా కాదు.ఎక్కువ మంది ఇష్టపడే మీనాల్లో ఇది కూడా ఒకటి. వ్యాపారులు దీన్ని 'పేదోడి చేప' అంటుంటారు. చౌకగా దొరకడం, ఎక్కువ ప్రొటీన్లు ఉండటంతో ఇష్టంగా తింటుంటారు. ప్రజాదరణ పొందిన ఈ చేప కేవలం మంచినీటిలో మాత్రమే విరివిగా దొరుకుతుంది. చెరువులు, కుంటలు, నదులు, చిత్తడినేలల్లో కనిపిస్తుంటుంది. ఇప్పుడది సముద్రంలో సైతం ఈదుకుంటూ వెళ్తోంది. అక్కడే ఆవాసాలు ఏర్పరచుకుంటోంది. సంతానం పెంచుకుంటోంది. ఈ పరిణామంపై పరిశోధకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులోని రామనాథపురం జిల్లా దేవీపట్టిణం సమీపంలోని బంగాళాఖాతం పాక్ జలసంధిలో ఇవి కనిపించడమే ఇందుకు కారణం.

**పాక్ జలసంధిలో చురుగ్గా..**

మదురై కామరాజర్ యూనివర్సిటీలోని మెరైన్ అండ్ కోస్టల్ స్టడీస్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ముత్తుసామి ఆనంద్ ఈ పరిశోధన చేశారు. ఆయనతో పాటు ఇదే యూనివర్సిటీకి చెందిన ఎన్విరాన్‌మెంటల్ అండ్ నేచురల్ రిసోర్సెస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కణ్ణన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి చెందిన స్వర్ణేంద్ర, సౌమిలీపాల్ పాల్గొన్నారు. దేవీపట్టిణం బీచ్‌లో మూడు ప్రాంతాల్ని ఎంపిక చేసుకుని నమూనాలు సేకరించగా వారికి పాక్ జలసంధిలో గుంపులుగా జలేబీ చేపలు దొరికాయి. సముద్రంలో 2మీ నుంచి 5మీ లోతు వరకు సంచరిస్తుండటాన్ని గమనించారు. ఇవి 14సెం.మీ నుంచి 23సెం.మీ పొడవుతో ఉన్నాయి. ఆడచేపలు, మగచేపలు కూడా దొరకడంతో అవి తమ సంతతి పెంచుకుంటున్నట్లు గుర్తించారు. వైగయ్ నది నుంచి సముద్రంలోకి వచ్చి ఉండొచ్చని పరిశోధకులు అంచనా వేస్తున్నారు.

**సముద్ర జీవులకు ముప్పు..**

ఈ చేపల గురించి ల్యాబ్‌లో చేపట్టిన పరిశోధనల్లో ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. మంచినీరు, ఉప్పునీరు.. ఇలా తన చుట్టూ ఉన్న పరిసరాల్ని బట్టి ఈ చేప తనను తాను మార్చుకుని అలవాటుపడుతోందని తెలుసుకున్నారు. వీటి పొట్టలో ఉన్న ఆహారం ఏమిటని పరిశీలిస్తే.. సముద్రంలో మృదు జీవులైన కోపెపాడ్స్, మొలస్క్, చిన్న ప్లాంక్‌టన్స్, పాలీచెట్ పురుగులను తింటూ ఇవి బరువు పెరుగుతున్నాయని గుర్తించారు.

# ఏడేళ్ల తర్వాత బోగాపురం మరో శంషాబాద్ !

విజయనగరం : జిల్లా బోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. మరో రెండేళ్లలో తొలి విమానం దిగేలా చూడనున్నారు. ఎయిర్ పోర్టు వల్ల ఏమి వస్తుందని అనుకునేవాళ్లు చాలా మంది ఉంటారు..కానీ శంషాబాద్ సక్సెస్ రేటును చూసిన వాళ్లు.. బోగాపురంతో విజయనగరమే కాదు%ౌ% ఉత్తరాంధ్ర వాల్యూ పెరుగుతుందని ఖచ్చితంగా భావిస్తారు.శంషాబాద్ ఎయిర్ పోర్టును ఎక్కడో ఊరవతల ప్లాన్ చేసినప్పుడు చాలా మంది ఇదేం పిచ్చిపని అనుకున్నారు. ఎయిర్ పోర్టు అంటే%ౌ% రాకపోకల కేంద్రం మాత్రమే కాదు.. దాన్ని బేస్ చేసుకుని ఓ ప్రత్యేకమైన, వ్యాపార, వాణిజ్య కేంద్రాల్ని.. ఉపాధి సిటీ తయారవ్వాలి. ఇప్పుడు శంషాబాద్ ఉపాధి కేంద్రం. ఎన్నో పరిశ్రమలు .. వ్యాపారాలు వచ్చాయి. స్టార్ హొటల్లు.. చిన్న హొటళ్లు వచ్చాయి. బోగాపురం ఎయిర్ పోర్టు కూడా ఆ స్థాయిలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఉపయోగపడనుంది.హైదరాబాద్ వేరు.. విశాఖ వేరు. కానీ విశాఖకు చాలా ప్లస్ పాయింట్స్ ఉన్నాయి. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీతో పాటు టూరిజానికి బాగా పేరు మోసింది. విద్యారంగం అభివృద్ధి చెందింది. పారిశ్రామిక కేంద్రంగా మారేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. వాటికి ఎయిర్ పోర్టు ఎంతో ఆలంబన కానుంది. బోగాపురంలో తొలి విమానం దిగిన తర్వాత అసలు మ్యాజిక్ ప్రారంభమవుతుందని అనుకోవచ్చు. రాష్ట్రంలో అత్యధిక గ్రోత్ రేట్ ఉండే ప్రాంతంగా ఉత్తరాంధ్ర మారుతుంది.అయితే ఇది ఉత్తినే అయిపోదు.. ప్రభుత్వాల చిత్తశుద్ధి ముఖ్యం. అధికారంలో ఉండే ప్రభుత్వాలు విశాల దృక్పథంతో ఉంటే ఈ పాటికే బోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయ్యేది. ఇప్పుడైనా పనులు జోరుగా సాగుతున్నాయి కాబట్టి.. సమస్యలు ఉండవని భావిస్తున్నారు.

# రేషన్ బియ్యం వాహనాలపై నాదెండ్ల సంచలన వ్యాఖ్యలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన పౌరసరఫరాల శాఖ, రేషన్ బియ్యం పంపిణీ వాహనాలపై కీలక సమీక్ష జరిగింది. ఎండీయూ వాహనాల వల్ల నష్టమే తప్ప లాభం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్, ఉన్నతాధికారులు పేర్కొన్నారు.ఎండీయూలను త్వరలో రద్దు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఎండీయూ వాహనాలకు ఇంకా చెల్లింపులు జరపాల్సి ఉండడంతో సమస్యను ఎలా పరిష్కరించాలన్న దానిపై కసరత్తు చేయాలని సీఎం చెప్పుకొచ్చారు. బియ్యం డోర్ డెలివరీ పేరుతో చేపట్టిన విధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా ఈ వాహనాల ద్వారా రేషన్ డోర్ డెలివరీ జరగలేదని మంత్రి అన్నారు. వీధి చివర వాహనం పెట్టి మాత్రమే బియ్యం పంపిణీ చేశారు.. రేషన్ డోర్ డెలివరీ పేరుతో రూ.1,844 కోట్లతో 9260 వాహనాలు గత ప్రభుత్వం కొనుగోలు చేసిందని అధికారులు వెల్లడించారు. రేషన్ బియ్యం తరలింపు వాహనాలను కూడా బియ్యం స్మగ్లింగ్ కు వాడుకున్నారన్న అంశంపై సమీక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావన తీసుకొచ్చారు.రేషన్ డీలర్లను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై త్వరలో సమావేశం పెడదామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ విధానంలో సమూల మార్పులకు నిర్ణయం తీసుకున్నారు. పౌర సరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమన్వయం ద్వారా అందుబాటులో నిత్యావసర వస్తువులు ఉంచాలని మంత్రులతో పాటు అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. 2019 ముందు వరకు సివిల్ సప్లైస్ శాఖ అప్పులు రూ.21,622 కోట్లు కాగా.. ఐదేళ్లల్లో వైసీపీ ప్రభుత్వం ఆ అప్పులను రూ. 41550 కోట్లకు తీసుకువెళ్లిందని ముఖ్యమంత్రి అన్నారు. రేషన్ షాపుల ద్వారా అనేక రకాల సరుకులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**స్కిల్ సెన్సెస్‌కు యాప్**

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేయనుంది. స్కిల్ గణన చేపట్టాలని నిర్ణయించిన ఏపీ ప్రభుత్వం... దీన్ని వినూత్నంగా నిర్వహించాలని నిర్ణయించింది. కేవలం చదువుకున్న వారి వివరాలే కాకుండా అందరిలో ఉన్న స్కిల్‌ను వెలికితీసే దిశగా చర్యలు తీసుకుంటోంది. 15ఏళ్ల నుంచి దాదాపు అరవై ఏళ్ల వరకు వయసున్న వారి స్కిల్స్‌ను గుర్తించేందుకు ఈ గణన ఉపయోగపడాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజల ఇష్టాలు తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని భావిస్తోంది ప్రభుత్వం. స్కిల్ గణన కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేక యాప్ తీసుకొచ్చి ప్రజల నైపుణ్యాలు, వారు ఇంకా ఏ రంగంలో రాణించాలనే ఆలోచనలో ఉన్నారో తెలుసుకోనుంది. కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారి వివరాలే కాకుండా వ్యవసాయం సహా ఇతర చేతి వృత్తుల వారిని కూడా ఈ విభాగంలోకి తీసుకురానుంది. ఇలా చేయడం వల్ల ఏ రంగంలో ఎంత మంది ప్రజలు ఉన్నారో తెలియనుంది. వారికి ఉన్న ఆసక్తి తెలుసుకొని వారికిని ట్రైనింగ్ ఇవ్వడం అందులో లేటెస్ట్ విధానాలు వివరించగలుగుతామని ప్రభుత్వం యోచిస్తోంది.

# విద్యార్థినిలకు హాస్టల్ ఆవరణలో కనిపించిన వింత జంతువు.. ఏంటిది..?




అమరావతి : ఉదయాన్ని కాలేజికి వెళ్ళేందుకు సిద్దమై హాస్టల్ నుంచి బయటకు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థినిలకు హాస్టల్ ఆవరణలో ఒంటినిండా పొలుసులతో భయం గొలిపే విధంగా ఉన్న జంతువు కనిపించింది.ఇటు జనావాసాలకు, అటు అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న తమ హాస్టల్‌లో అప్పుడప్పుడు చిన్నచిన్న పెంపుడు జంతువులు రావడం సహజమే అయినా ఈ జంతువు మాత్రం చిన్నసైజు డైనోసార్‌లా ఉండటంతో విద్యార్ధినులు దాన్ని చూసి భయంతో పరుగులు పెట్టారు హాస్టల్ ఆవరణలో కలియతిరుగుతూ పురుగులను, చీమలను పట్టుకుని తింటున్న ఆ జీవి అరుదైన జాతికి చెందిన అలుగుగా కొందరు గుర్తించారు. వెంటనే ఈ సమాచారాన్ని హాస్టల్ సిబ్బందికి చేరవేశారు.

**ఇలా చిక్కింది:** ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం దరిమడుగు గ్రామ సమీపంలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలోని లేడీస్ హాస్టల్‌లో అరుదైన జంతుజాతికి చెందిన అలుగు ప్రత్యక్షమైంది. అలుగు జంతువు హాస్టల్ ఆవరణలో తిరుగుతుండటంతో విద్యార్థినిలు భయాందోళనలకు గురయ్యారు. ఒంటి నిండా పొలుసులతో బోన్‌సాయ్ డైనోసార్‌లాగా ఉన్న అలుగు జంతువును చూసి విద్యార్థినిలు తొలుత ఆందోళన చెందారు అయితే అలుగు హానికర జంతువు కాదని తెలుసుకుని అందరూ ఊపిరిపీల్చుకున్నారు. వెంటనే హాస్టల్ వాచ్మెన్, సిబ్బందిని అలుగును పట్టుకుని ఓ ఖాళీ డ్రమ్ములో ఉంచారు దానికి కూరగాయలను ఆహారంగా ఉంచారు కాలేజీ యాజమాన్యానికి సమాచారాన్ని అందచేశారు అలుగు జంతువును పరిశీలించిన కాలేజి యాజమాన్యం మార్కాపురం ఫారెస్ట్ ఆఫీస్ సమాచారం ఇచ్చారు సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది కాలేజిలో పట్టుకున్న అలుగును స్వాధీనం చేసుకున్నారు. ఈ అలుగును దోర్నాల ఫారెస్ట్ లో వదులుతామని కాలేజీ యాజమాన్యానికి తెలిపారు ఫారెస్ట్ అధికారులు.

**ఒక్కో అలుగు కోటి రూపాయలు పలుకుతుంది :** ప్రపంచంలో ఎక్కువగా అక్రమ రవాణా జరుగుతున్న జంతువుల్లో అలుగు ప్రథమ స్థానంలో ఉంది సాధు జంతువుగా ఉన్న అలుగును పట్టుకోవడం సులువు కావడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి ఎక్కువగా డిమాండ్ ఉంది దీంతో అలుగును అక్రమ రవాణా చేసేందుకు స్మగ్లర్లు ఎక్కువగా విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు%ౌ% ఒక్కో అలుగు 80 లక్షల వరకు ధర పలుకుతుందట%ౌ% కొన్ని సందర్భాల్లో కోటి రూపాయలకు పైగా దీని ధర ఉంటుందట%ౌ% ప్రధానంగా చైనా, వియత్నాంలలో దీని మాంసానికి డిమాండ్ ఎక్కువ అలాగే విదేశాల్లో ఔషధ ప్రయోజనాల కోసం ఈ అలుగును వినియోగిస్తారు ఎంతో ధృడంగా ఉండే దీని ఒంటిపై ఉన్న పొలుసులతో వివిధ రకాల ఆభరణాలు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, వాలెట్లు తయారు చేస్తారు చీమలు, చెదపురుగులను తింటూ అలుగు తన మనుగడ సాగిస్తుంది ఇతర జంతువులకు కానీ, మనుషులకు కానీ ఎలాంటి హానీ చేయదు ఎవరైనా తనను పట్టుకోవడానికి ప్రయత్నిస్తే ముడుచుకుపోతుంది దీంతో దీన్ని ఈజీగా పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్నారు ఈ జంతువుకు భయం కూడా ఎక్కువ వీటిని విక్రయించేందుకు స్మగ్లర్లు సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ కూడా ఉపయోగిస్తున్నారంటే అతిశయోక్తి కాదు.

# అమరావతి.. ఈసారి సినిమా వాళ్లకు చోటు లేదు



అమరావతి : గతంలో రాజధాని అమరావతి విషయంలో సినీ దర్శకుడు రాజమౌళి సలహాలు కూడా తీసుకున్నారు సీఎం చంద్రబాబు. సింగపూర్ డిజైన్లు, ఇతరత్రా హడావిడి బాగానే జరిగింది.ఒకరకంగా ఆ హడావిడే చంద్రబాబు కొంప ముంచింది, 2019లో ఓటమికి కారణం అయింది. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చాక రాజధాని నిర్మాణంపై మరోసారి సీఎం చంద్రబాబు దృష్టిసారించారు. అయితే ఈసారి సినిమావాళ్లకు అక్కడ ప్రయారిటీ లేదు. హడావిడి అసలే లేదు. మాటలు చెప్పడం కంటే చేతల్లో పని చేసి చూపించాలనుకుంటున్నారు చంద్రబాబు. అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవన సముదాయాలను హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం ఈరోజు పరిశీలించింది. భవనాల పటిష్ఠత, సామర్థ్యాన్ని నిర్ధారించడానికే తాము ఇక్కడకు వచ్చామన్నారు నిపుణులు. అయితే దానికి మరికొంత సమయం పడుతుందన్నారు. భవనాల ప్రస్తుత స్థితిని అంచనా వేసినా అక్కడ వర్షపు నీరు నిలిచి ఉందని, దాని ప్రభావంతో నిర్మాణ సామగ్రి దెబ్బతిన్నదని వారు తేల్చారు. పూర్తిగా పరిశీలించాక ప్రభుత్వానికి, సీఆర్డీఏకి నివేదిక అందజేస్తామన్నారు.అమరావతికి 15వేల కోట్ల రూపాయల నిధుల్ని రుణంగా అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో హామీ ఇచ్చింది.

# Cabinet approves 8 major highway projects including ring road in Ayodhya

